క్లుప్తంగా

వలంటీర్ల ఖాళీల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

రేపల్లె రూరల్: రేపల్లె పట్టణ పరిధిలోని ఖాళీగా ఉన్న 39 వలంటీరు పోస్టుల నియామకానికి జిల్లా కలెక్టర్ నుంచి ఆదేశాలు అందినట్లు మున్సిపల్ కమిషనర్ విజయసారధి తెలిపారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో సోమవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. 27వతేదీ నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరించే ప్రక్రియ ప్రారంభమైందని, ఏప్రిల్ 11వతేదీ వరకు ఈ ప్రక్రియ కొనసాగుతుందని చెప్పారు. 12 నుంచి 21వతేదీ వరకు దరఖాస్తుల పరిశీలన, 24 నుంచి 27 వరకు సెలక్షన్ కమిటీచే ఇంటర్వ్యూ నిర్వహిస్తామన్నారు. 4వ తేదీన ఎన్నికైన వలంటీర్లకు నియామకపత్రాలు అందజేస్తామని చెప్పారు. 18 నుంచి 35 సంవత్సరాల మధ్య వయస్సు ఉండి ఆసక్తి కలిగిన అభ్యర్థులు వెంటనే దరఖాస్తు చేసుకోవాలన్నారు. పూర్తి వివరాలకు మున్సిపల్ కార్యాలయంలో సంప్రదించాలన్నారు.

స్పందనలో సమస్యలకు సత్వర పరిష్కారం

ఆర్డీఓ జగన్నాథం పార్థసారథి



రేపల్లె: స్పందనలో ప్రజల సమస్యలకు సత్వరమే పరిష్కారం లభిస్తుందని ఆర్డీఓ జగన్నాథం పార్థసారథి అన్నారు. స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమంలో ఆయన పాల్గొని అర్జీలను స్వీకరించారు. సిమెంట్ రోడ్డు నిర్మాణానికై, డీకే పట్టాభూమికి హద్దులు నిర్ణయించాలని, ఎస్సీ కాలనీలో రామాలయం తెరిపించాలని, ఇతర సమస్యలపై మరో రెండు అర్జీలు అందినట్లు చెప్పారు. సమస్యలను పరిశీలించి పరిష్కరిస్తామని చెప్పారు.

ఘనంగా కార్పెంటర్స్ డే



భట్టిప్రోలు: ఆంధ్రప్రదేశ్ కార్పెంటర్స్ అసోసియేషన్ వేమూరు నియోజకవర్గ అధ్యక్షుడిగా భట్టిప్రోలు మండలం వెల్లటూరుకు చెందిన కోడూరు వెంకటేశ్వరరావు గత ఐదేళ్లుగా అసోసియేషన్ బాధ్యతలతో పాటు, స్వచ్ఛందంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నందుకుగాను కార్పెంటర్స్ డే పురస్కరించుకుని సోమవారం ఎంపీపీ దావూరి వెంకట లలిత కుమారి సన్మానించారు. కార్పెంటర్స్ డే సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. నాయకులు దావూరి నాగమల్లేశ్వరరావు పాల్గొన్నారు.

ఘనంగా ప్రతిష్టా మహోత్సవం



గొరిగపూడి(భట్టిప్రోలు): భట్టిప్రోలు మండలం గొరిగపూడి గ్రామంలో కొలువైన అతి ప్రాచీనమైన భ్రమరి దుర్గాదేవి సమేత నాగేశ్వరస్వామి ఆలయ పునః ప్రతిష్టా కార్యక్రమంలో భాగంగా సోమవారం నూతన రాతి దర్వాజా ప్రతిష్టా మహోత్సవం శాస్త్రయుక్తంగా నిర్వహించారు. అర్చకుడు ఆమంచి సృజన్ కుమార్ ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు జరిగాయి. పూజా కార్యక్రమాల్లో గొరిగపూడికి చెందిన కరణం కుటుంబ సభ్యులు, భగవాన్ దయాకర్ దంపతులు, పాల్గొన్నారు. స్వామి వారికి పంచలోహ సహిత శివపార్వతుల విగ్రహాలను ఆ దంపతులు, కుటుంబ సభ్యులు సమర్పించారు.

కళ్లజోళ్లు పంపిణీ



కొల్లూరు: కంటి శుక్లాలు తీయించుకుని కళ్లజోళ్లు అవసరమైన కంటి సంబంధిత వ్యాధిగ్రస్తులకు గ్రేస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కళ్లజోళ్ల పంపిణీ చేపట్టారు. సోమవారం కొల్లూరులో నిర్వహించిన కార్యక్రమంలో శుక్లాలకు శస్త్ర చికిత్సలు చేయించుకున్న 80 మందికి ఫౌండేషన్ నిర్వాహకుడు కైతేపల్లి షాలెంరాజు కళ్లజోళ్లు అందజేశారు. కార్యక్రమంలో అమర్తలూరు మాజీ ఎంపీపీ ఎం.రత్నప్రసాద్, ఫౌండేషన్ సభ్యులు సురేష్, నాని, దాసు, గురవయ్య, లక్ష్మణరావు, రవి పాల్గొన్నారు.

నీటి పరిరక్షణపై అవగాహన ర్యాలీ

బాపట్ల అర్బన్: బాపట్ల మహిళా ఇంజినీరింగ్ కళాశాల జాతీయ సేవా విభాగం యూనిట్ - 2 దేవుడు మాన్యంలో ప్రత్యేక శిబిరాన్ని ఈనెల 25న ప్రారంభించారు. శిబిరంలో భాగంగా మూడోరోజు సోమవారం నీటి పరిరక్షణ, ప్లాస్టిక్ వ్యర్థాలపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ అనంతరం అంగన్‌వాడీ విద్యార్థులకు ఆటల పోటీలను నిర్వహించారు. ఈ ప్రత్యేక శిబిరాన్ని జాతీయ సేవా విభాగాధిపతి కళ్యాణి ప్రారంభించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

పేదల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యం

- రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగ నాగార్జున
- పెరవలిలో గడప గడపకు మన ప్రభుత్వం



సంక్షేమ పథకాలు అమలు తీరు గురించి అడిగి తెలుసుకుంటున్న మంత్రి మేరుగ నాగార్జున

పెరవలి(వేమూరు): పేదల అభ్యున్నతే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగ నాగార్జున పేర్కొన్నారు. వేమూరు మండలంలోని పెరవలి గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ప్రతి గడపకు వెళ్లి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు అమలు తీరు గురించి లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. ఆయన మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తన సుదీర్ఘ పాదయాత్రలో ప్రజల సమస్యలను స్వయంగా గమనించి, అధికారంలోకి వచ్చిన వెంటనే సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని చెప్పారు. నారా చంద్రబాబు నాయుడు పరిపాలన అంతా అవినీతితో కూడినదన్నారు. యువతీ, యువకులకు స్కిల్ డెవలప్‌మెంట్ నెపంతో రూ.371 కోట్లు మింగి వేసిన అవినీతి పరుడన్నారు. అనంతరం మంత్రి గ్రామంలోని సమస్యలు తెలుసుకుని, వాటిని సత్వరమే పరిష్కరించవల్సిందిగా అధికారులను ఆదేశించారు. గ్రామ సర్పంచ్ దాది వెంకట లక్ష్మీరాజ్యం, దాది సుబ్బారావు, ఎంపీటీసీ దాది రజని, కాకులేశ్వరరావు, మార్కెట్ యార్డు ఛైర్మన్ బొల్లిముంత ఏడుకొండలు, పట్టెల రంగబాబు, మాజీ సర్పంచి దాసరి పోతురాజు, జడ్పీటీసీ మాజీ సభ్యుడు విష్ణుమొలకల వెంకటేశ్వరావు, ఎంపీటీసీ మాజీ సభ్యుడు దాసరి మోహన్ రావు, దాసరి వసంతరరావు, దాసరి సుబ్రమణ్యం, తాత గంగయ్య, కొండ్రు శ్రీనివాసరరావు, గుమ్మడి సత్యనారాయణ, గుమ్మడి చిన్న, దాసరి శ్రీనివాసరావు, తోట కూర ధర్మరావు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా వీరబ్రహ్మేంద్రస్వామి తిరునాళ్ల



బహ్మంగారికి పూజలు చేసిన ఎమ్మెల్యే కోన రఘుపతి



గ్రామోత్సవానికి తరలివచ్చిన బ్రహ్మంగారి మొక్కుబడి జెండాలు

ఏత్రవారిపాలెం(కర్లపాలెం): మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి వారి ఆరాధనా తిరునాళ్ల మహోత్సవం సోమవారం రాత్రి అత్యంత వైభవంగా జరిగింది. ఎమ్మెల్యే కోన రఘుపతి, మాజీ ఎమ్మెల్యే చీరాల గోవర్ధనరెడ్డి స్వామివారిని దర్శించుకుని పూజలు చేశారు. చీరాల గోవర్ధనరెడ్డి స్వామివారి మొక్కుబడి జెండాలకు కొబ్బరికాయ కొట్టి ఊరేగింపు ప్రారంభించారు. పూజలలో ఎమ్మెల్యేతో పాటు వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ దొంతిబోయిన సీతారామిరెడ్డి, గ్రామ సర్పంచ్ చీరాల వెంకటలక్ష్మి, చీరాల శ్రీనివాస రెడ్డి, చీరాల సత్యనారాయణ రెడ్డి, యల్లావుల ఏడుకొండలు ఉన్నారు. తిరునాళ్లలో స్వామివారి ఆలయ జెండాతో పాటు గ్రామంలో భక్తుల మొక్కుబడుల జెండాలను ప్రత్యేకంగా అలంకరించిన వాహనాలపై ఉంచి మంగళ వాయిద్యాలు, కనక తప్పెట్లతో గ్రామోత్సవం నిర్వహించారు. స్వామివారి జండాలకు మహిళలు హారతులిచ్చి పూజలు చేసి టెంకాయలు సమర్పించారు. గ్రామోత్సవంలో స్వామివారి జెండాలు పాతనందాయపాలెం డొంకమీదుగా కర్లపాలెం ఐలాండ్ సెంటర్ వరకు అక్కడి నుంచి తిరిగి ఊరేగింపు చేస్తూ స్వామివారి గుడి వద్దకు తీసుకువచ్చి రావి చెట్టుకు జెండాలను ప్రతిష్టించారు. తిరునాళ్లలో భాగంగా ఆలయానికి రంగురంగుల విద్యుత్ దీపాలను అలంకరించారు. ఆలయం వద్ద విద్యుత్ ప్రభలను ఏర్పాటు చేశారు. తిరునాళ్లకు వేలాది మంది భక్తులు వచ్చి బ్రహ్మంగారి స్వామిని దర్శించి పూజలు చేసి రావిచెట్టు వద్ద కొబ్బరి కాయలు కొట్టారు. ఆలయం వద్ద ఏర్పాటుచేసిన సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు మురళీ కోలాటం భజన, బ్రహ్మంగారి చరిత్ర పౌరాణిక నాటక ప్రదర్శన భక్తులను ఆకట్టుకుంది. తిరునాళ్లలో ఎలాంటి అల్లర్లు జరగకుండా స్థానిక ఎస్‌ఐ ఎం.శివయ్య తమ సిబ్బందితో బందోబస్తు నిర్వహించారు.

విద్యార్థులు డ్రగ్స్‌కు బానిసలు కావొద్దు

రేపల్లె డీఎస్పీ టి.మురళీకృష్ణ



విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న పోలీస్ అధికారులు

చెరుకుపల్లి: విద్యార్థి దశలో మత్తు పదార్థాలకు బానిసలైతే వారి జీవితం అంధకారంగా మారుతుందని రేపల్లె డీఎస్పీ టి.మురళీకృష్ణ తెలిపారు. జిల్లా పోలీసు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సోమవారం గీతం డిగ్రీ కళాశాలలో మాదక ద్రవ్యాల నివారణలో భాగంగా సంకల్పం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ విద్యార్థి దశలో డ్రగ్స్‌కు దూరంగా ఉండి భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలన్నారు. చిన్నతనంలోనే డ్రగ్స్‌కు బానిసలు అవ్వటం ద్వారా సమాజంలో విలువ కోల్పోయి తద్వారా అనారోగ్య పాలై జీవితాలు అంధకారమవుతాయని విద్యార్థులకు సూచించారు. ప్రతి కళాశాలలో డ్రగ్స్‌కు సంబంధించిన సమాచారం అందించటం కోసం కళాశాల ఆవరణలోనే ఒక డ్రాప్ బాక్సు ఏర్పాటు చేస్తున్నామని, ఈ డ్రాప్ బాక్సులో ఎవరైనా డ్రగ్స్‌కు సంబంధించిన సమాచారం తెలిస్తే వివరంగా రాసి డ్రాప్ బాక్స్‌లో వేయాలన్నారు. వాటిని కళాశాల సిబ్బంది గుర్తించి పోలీసులకు సమాచారం అందిస్తారన్నారు. అనంతరం విద్యార్థులతో డ్రగ్స్‌కు దూరంగా ఉంటామని ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో రేపల్లె రూరల్ సీఐ ఎ.శివశంకర్, నగరం ఎస్‌ఐ రామకృష్ణ, హర్షవర్ధన ఎడ్యుకేషనల్ కార్యదర్శి పైనం సాయి రంగారెడ్డి, ప్రిన్సిపాల్ రత్నకుమార్, విద్యార్థులు పాల్గొన్నారు

రోటరీ ఆధ్వర్యంలో మౌలిక సదుపాయాల కల్పన



పాఠశాలలో టాయిలెట్‌లు ప్రారంభించిన రోటరీ గవర్నర్ రాజశేఖర్ రెడ్డి

కూచిపూడి(వేమూరు): అమర్తలూరు మండలం కూచిపూడి గ్రామంలో కోగంటి వారి హైస్కూలులో విద్యార్థులకు తాగు నీటి కుళాయిలు, బాలురు, బాలికల టాయిలెట్‌లను ఉమ్మడి జిల్లా రోటరీ క్లబ్ గవర్నర్ టి.రాజశేఖర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోటరీ ఇంటర్నేషనల్ క్లబ్ ద్వారా అనేక సేవ కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని ఆయన చెప్పారు. ప్రభుత్వ పాఠశాలల్లో రోటరీ క్లబ్ ద్వారా బాలురు, బాలికలకు టాయిలెట్‌లు, తాగునీటి సౌకర్యం ఏర్పాటు చేశామన్నారు. ప్రభుత్వం నాడు-నేడు పథకం ద్వారా పాఠశాలల్లో అనేక మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అందువల్ల రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో హ్యాపీ స్కూలు ప్రాజెక్ట్ ద్వారా ఎయిడెడ్ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన చెప్పారు. ఈ ప్రాజెక్ట్ పరిధిలో 12 పాఠశాలలు అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. ఇప్పటివరకు నాలుగు పాఠశాలల్లో పూర్తి చేయడం జరిగిందని ఆయన చెప్పారు. ప్రభుత్వం విద్యార్థులకు విద్య, వైద్యంపై ప్రత్యేక దృష్టి సారిస్తుందని, విద్యార్థులు బాగా చదువుకోవాలని ఆయన చెప్పారు. రోటరీ క్లబ్ అసిస్టెంట్ గవర్నర్ జి.వెంకటరత్నం, తెనాలి అధ్యక్షుడు పూర్ణచంద్రరావు, కన్నెగంటి మురళీ కృష్ణ, కొల్లి సింగరావు, రాఘవయ్య, కిషోర్ కుమార్ పాల్గొన్నారు.

తెనాలిలో ప్రపంచ రంగస్థల దినోత్సవం



సీనియర్ నటుడు పెద్దీటి యోహానుకు పురస్కారం

తెనాలి: పట్టణానికి చెందిన సాహితీ సాంస్కృతిక సంస్థ స్వరలయ వేదిక ఆధ్వర్యంలో సోమవారం ప్రపంచ రంగస్థల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. సంస్థ వ్యవస్థాపకుడు సాయి లక్కరాజు అధ్యక్షత వహించగా.. ముఖ్య అతిథిగా కవి పండితుడు పొన్నపల్లి గోపాలకృష్ణ పాల్గొన్నారు. ప్రపంచ రంగస్థల దినోత్సవం ఆవిర్భావాన్ని విశదీకరించారు. సీనియర్ నటుడు, రచయిత పెద్దీటి యోహానుకు ప్రపంచ రంగస్థల దినోత్సవ పురస్కారాన్ని ప్రదానం చేశారు. రంగస్థల నటులు డైరీ మూర్తి, ఇంద్రజాలికుడు, నటుడు శేఖర్, మల్లేశ్వరరావు, హేమంత్, కేవీ రామకృష్ణ, ప్రేమ్‌కుమార్ మాట్లాడారు.

మా-ఏపీ కార్యాలయంలో...

పట్టణ ఆలపాటి నగర్‌లోని మా-ఏపీ కార్యాలయంలో సాయంత్రం ప్రపంచ రంగస్థల దినోత్సవాన్ని నిర్వహించారు. సంస్థ వ్యవస్థాపకుడు, సినీ దర్శకుడు దిలీప్ రాజా మాట్లాడారు. రంగస్థలం కళాకారులకు జన్మస్థలమని పేర్కొన్నారు. కళాకారులకు చక్కని భవిష్యత్ ఉన్నప్పుడే రంగస్థలం వెలుగుగొందుతుందని అభిప్రాయపడ్డారు. ప్రభుత్వాలు వయసుతో నిమిత్తం లేకుండా పేద కళాకారులకు పింఛన్లు మంజూరు చేయాలని కోరారు.

పేకాట రాయళ్ల అరెస్టు



చుండూరు(వేమూరు): పేకాట శిబిరాలు నిర్వహించేవారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్‌ఐ నవీన్ హెచ్చరించారు. చుండూరు మండలంలోని యడ్లపల్లి గ్రామ శివారు నిమ్మ తోటల్లో సోమవారం పేకాట ఆడుతున్న 9 మందిని అరెస్టు చేసి, వారిని నుంచి రూ 1.10లక్షలు వేలు స్వాధీనం చేసుకున్నామని ఆయన చెప్పారు.

వలంటీర్ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

తెనాలి అర్బన్: తెనాలి పట్టణంలో వార్డు వలంటీర్ పోస్టులకు ఆదివారం జిల్లా జాయింట్ కలెక్టర్ నోటిఫికేషన్ జారీ చేసినట్లు తెనాలి మున్సిపల్ కమిషనర్ ఎం.జశ్వంతరావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. 30వ తేదీ లోపు ఆన్‌లైన్‌లో దర ఖాస్తు చేసుకోవాలని సూచించారు. 31న దరఖాస్తు ల పరిశీలన, ఏప్రిల్ 1 నుంచి 4వ తేదీ వరకు ఇంటర్వ్యూలు, 6న ఎంపికైన అభ్యర్థుల జాబితా ప్రకటన, అదేరోజు విధులకు హాజరు కావాల్సి ఉంటుందని వివరించారు. అర్హులు వలంటీర్ పోస్టులకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

స్పందన'లో 9 అర్జీలు

తెనాలి: ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రతి వారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో నిర్వహిస్తున్న స్పందన సమావేశాన్ని ప్రజలు వినియోగించుకోవాలని తెనాలి సబ్ కలెక్టర్ గీతాంజలి శర్మ సూచించారు. సోమవారం స్పందన సమావేశంలో ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. మొత్తం తొమ్మిది అర్జీలు వచ్చాయి. వీటిలో సీనియర్ సిటిజన్ చట్టం కింద న్యాయం చేయాలని కోరుతూ ఒక అర్జీ రాగా, ట్రాఫిక్, డ్రెయినేజీ సమస్యల పరిష్కారానికి, ఓటీఎస్ అమలుకు, నష్ట పరిహారం ఇప్పించాలని, విద్యుత్, కమ్యూనిటీ, ఆర్‌ఓఆర్ అంశాలపై అర్జీలు వచ్చాయి. వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.

కళాకారుడు వెంకటరామయ్యకు సన్మానం



తెనాలిఅర్బన్: నందమూరి తారక రామారావు శత జయంతి ఉత్సవాల్లో భాగంగా పెమ్మసాని థియేటర్‌లో సోమవారం తిరుగులేని మనిషి చిత్రాన్ని ఉచితంగా ప్రదర్శించారు. మంగళవారం దేవాంతకుడు చిత్రాన్ని ప్రదర్శించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. అనంతరం పౌరాణిక నాటక కళాకారుడు నరాలశెట్టి వెంకటరామయ్యను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో గోగినేని రామకృష్ణ, ఆలపాటి వీరాంజనేయులు, అడపా సంపతరావు, దేవినేని శ్రీనివాసమూర్తి, దేవభక్తుని ఉమామహేశ్వరరావు, పెమ్మసాని పోతురాజు, ఈదర శ్రీనివాసరావు, సుంకర హరికృష్ణ, ఎన్టీఆర్ జగన్, ముప్పనేని రాఘవరావు, దేవిశెట్టి భాస్కర్, ముళ్ళపూడి వెంకట్, నల్లూరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కేవీలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

తెనాలిఅర్బన్: చినరావూరులోని కేంద్రీయ విద్యాలయంలో 1వ తరగతి ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ శ్రీకాంత్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఏప్రిల్ 17లోపు కేంద్రీయ విద్యాలయ సంఘటన్ వైబ్ సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. 2023 మార్చి 31లోపు ఆరేళ్లు నిండిన వారు అర్హులని పేర్కొన్నారు. పై తరగతులకు ఖాళీలల ఆధారంగా ఏప్రిల్ 3 నుంచి 12వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరించనున్నట్లు తెలిపారు. సీబీఎస్ఈ పదో తరగతి ఫలితాలు విడుదలైన పది రోజులకు 11వ తరగతి ప్రవేశాలకు దరఖాస్తులను కేంద్రీయ విద్యాలయంలో స్వయంగా అందజేయవచ్చని తెలిపారు.

గుండెపోటుతో హోంగార్డు మృతి

తెనాలిరూరల్: గుండె పోటుతో హోంగార్డు మృతి చెందిన ఘటన సోమవారం చోటుచేసుకుంది. వివరాల మేరకు.. సత్తెనపల్లి మండలం నందిగామకు చెందిన గొట్టిముక్కల దేవకుమార్(48) తెనాలిలో హోంగార్డుగా ట్రాఫిక్ విభాగంలో పని చేస్తున్నాడు. కుటుంబంతో స్థానికంగా నివాసం ఉంటున్న అతనికి.. ఉదయం ఛాతిలో నొప్పి రావడంతో కుటుంబ సభ్యులు తెనాలి జిల్లా వైద్యశాలకు తరలించారు. అప్పటికే దేవకుమార్ మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు.

సీఎం వైఎస్ జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం



సీఎం జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేసిన దృశ్యం

ఖాజీపాలెం(పిట్టలవానిపాలెం): ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మహిళా పక్షపాతి అని ఖాజీపాలెం గ్రామ సర్పంచి కుంతం అనూష, వైఎస్సార్ సీపీ నాయకుడు ప్రసన్నరాజు అన్నారు. మండలంలోని ఖాజీపాలెం గ్రామంలో డ్వాక్రా మహిళలు, స్థానిక నాయకులతో కలిసి సీఎం జగన్ మోహన్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈసందర్భంగా సర్పంచి మాట్లాడుతూ కరోనా కష్ట కాలంలో కూడా సంక్షేమ పథకాలను కొనసాగించిన గొప్ప వ్యక్తి సీఎం వైఎస్ జగన్ అనిఅన్నారు. అదేవిదంగా సంక్షేమ క్యాలెండర్ ప్రకటించి, ప్రతి సంక్షేమ పథకాన్ని ఠంచన్‌గా అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రికే దక్కిందన్నారు. ఇటువంటి ముఖ్యమంత్రి మళ్లీ మళ్లీ రావాలని ప్రజలు కోరుకుంటున్నారన్నారు. సొసైటీ అధ్యక్షుడు కూసంపూడి దేవేంద్రరాజు, మాజీ సర్పంచి ఏసుభక్తి, వార్డు సభ్యులు డేవిడ్, జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల విద్యాకమిటీ చైర్మన్ గుమ్మడి సీతయ్య, ఏపీఎం సంతోష్‌కుమార్, సీసీ గాంధీ, డ్వాక్రా మహిళలు ఉన్నారు.

పశువులకు గాలికుంటు టీకాలు



టీకాలు వేస్తున్న మంతెనవారిపాలెం పశు వైద్యాధికారి తిరుమల తేజ

పిట్టలవానిపాలెం: పశువులకు గాలికుంటు టీకాలు తప్పకుండావేయించాలని మంతెనవారిపాలెం పశు వైద్యాధికారి తిరుమలతేజ తెలిపారు. మండలంలోని మంతెనవారిపాలెం పశువైద్యశాలలో పశువులకు గాలి కుంటు వ్యాధి నివారణా టీకాలు వేశారు. వైద్యాధికారి మాట్లాడుతూ ఈనెల 24 వతేదీ నుంచి ఏప్రిల్ 24 వరకు టీకాలు వేస్తామని తెలిపారు. పశు పోషకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గ్రామస్తులు వెంకటపతిరాజు, సుబ్బారావు, రైతులు ఉన్నారు.

గంగడిపాలెంలో...

రేపల్లె రూరల్: పశువులకు ఏ మాత్రం అనారోగ్యం వాటిల్లినా పశు యజమానులు నిర్లక్ష్యం వహించకుండా వెంటనే పశువైద్యుడిని సంప్రదించి చికిత్సలు చేయించాలని పశువైద్యాధికారి ప్రవీణ్‌కుమార్ అన్నారు. మండలంలోని గంగడిపాలెం పంచాయతీలో సోమవారం నిర్వహించిన ఉచిత పశు వైద్యశిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా 150 పశువులకు గాలికుంటూ టీకాలు అందించటంతో పాటు, 58 పశువులకు తిరగకట్టేవి, అనారోగ్యంగా ఉన్నవాటికి, 16 దూడలకు నట్టల మందు అందచేశారు. కార్యక్రమంలో ఆర్‌బీకే ఇన్‌చార్జి జి.దేవర్దన్, సిబ్బంది శివకృష్ణ, ఏహెచ్ఏలు, పశు యజమానులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల సహకారంతో కళాశాల అభివృద్ధి



వసతి గృహ నిర్మాణాలకు శంకుస్థాపన చేస్తున్న వీసీ డాక్టర్ ఎ.విష్ణువర్ధన్ రెడ్డి

బాపట్ల: పూర్వవిద్యార్థులు వ్యవసాయ కళాశాల అభివృద్ధికి సహకారం అందించటం అభినందనీయమని విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ డాక్టర్ ఎ.విష్ణువర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. బాపట్ల వ్యవసాయ కళాశాలలో బాలుర వసతి గృహం శంకుస్థాపన కార్యక్రమం సోమవారం జరిగింది. ఈసందర్భంగా వీసీ డాక్టర్ ఎ.విష్ణువర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ రూ. 1.40కోట్ల వ్యయంతో గ్రౌండ్ ఫ్లోర్ నిర్మిస్తామని, విశాలమైన 10 గదులు, ఒక కిచెన్, డైనింగ్ హాల్‌తో ఆధునిక సౌకర్యాలతో ఇది నిర్మితమవుతుందన్నారు. 8 నెలల కాలంలో ఈ భవనం పూర్తవుతుందన్నారు. ఇది పూర్తిగా పూర్వ విద్యార్థుల ఆర్థిక వనరులతో నిర్మాణం కానున్నదని తెలియజేశారు. విశ్వ విద్యాలయ రిజిస్ట్రార్ డా.గుత్తా రామారావు, వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డా.వి.శ్రీనివాసరావు, రిటైర్డు డీన్ డా.జి.సుబ్బయ్య, డా.డి.విష్ణు శంకరరావు, డా.పి.వి.కృష్ణయ్య, డా.జి.రామచంద్ర రావు, 1962 బ్యాచ్‌కి చెందిన పూర్వ విద్యార్థి పాపిరెడ్డి, పూర్వ విద్యార్థులు, కళాశాల బోధన మరియు బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

ఆరోగ్య హక్కు చట్టాన్ని ఉపసంహరించుకోవాలి



సబ్ కలెక్టర్ గీతాంజలి శర్మకు వినతిపత్రం అందజేస్తున్న వైద్యులు

తెనాలిరూరల్: రాజస్థాన్ ప్రభుత్వం తీసుకువచ్చిన ఆరోగ్య హక్కు చట్టం అమలును ఉప సంహరించుకోవాలని వైద్యులు డిమాండ్ చేశారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్ పిలుపు మేరకు దేశ వ్యాప్త నిరసనలో భాగంగా ఐఎంఏ తెనాలి శాఖ వైద్యులు పట్టణంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. అధ్యక్షుడు డాక్టర్ జె.కోటి నాగయ్య మాట్లాడుతూ విధి విధానాలు సరిగా లేని చట్టాన్ని రూపొందించి, అమలు చేయడమే కాకుండా శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తున్న వైద్యులపై పోలీసులు లాఠీ ఝుళిపించడం దారుణమన్నారు. రాజస్థాన్ ప్రభుత్వం సదరు చట్టాన్ని ఉప సంహరించుకోవాలని డిమాండ్ చేశారు. సబ్ కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి సబ్ కలెక్టర్ గీతాంజలి శర్మకు వినతి పత్రం అందజేశారు. కె.అనిల్‌కుమార్, ఇ.శ్రీకాంత్, పావని ప్రియాంక, చందు సాంబ శివుడు, జేవీ సుబ్బారావు, బీసీహెచ్ సాంబిరెడ్డి తదితర వైద్యులు ఉన్నారు.

ప్లాస్టిక్ నివారణపై అవగాహన ర్యాలీ



కంపోస్టు ఎరువు తయారీపై అవగాహన కల్పిస్తున్న విద్యార్థినులు

తెనాలిటౌన్: కొలకలూరులో బాపట్ల వ్యవసాయ కళాశాల విద్యార్థినులు నిర్వహిస్తున్న జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) ప్రత్యేక శిబిరం సోమవారం ఐదో రోజుకు చేరింది. ప్రోగ్రాం ఆఫీసర్, ప్రొఫెసర్ ప్రసన్న కుమారి పర్యవేక్షణలో విద్యార్థినులు గ్రామంలో ప్లాస్టిక్ నివారణపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ప్లాస్టిక వాడకం వల్ల కలిగే నష్టాలను తెలియజేశారు. గ్రామంలోని చెరువు చుట్టూ ఉన్న ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించారు. అనంతరం మహిళా రైతులకు కంపోస్ట్ ఎరువును ప్రత్యక్షంగా తయారు చేసి, వివరించారు. పశువుల ఎరువు, ఇంట్లోని కూరగాయాల చెత్త, ఎండిన ఆకులు వంటి వ్యర్థాలతో ఎన్నో పోషక విలువలు కలిగినటువంటి కంపోస్టును తయారీ, వినియోగాన్ని తెలిపారు. కా ర్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ ప్రసన్న కుమారి, నా గలక్ష్మి, మహిళా రైతులు, కమాదుల సుబ్బలక్ష్మి, కో టేశ్వరమ్మ, అత్తలూరి వెంకాయమ్మ, విద్యార్థినులు పాల్గొన్నారు.

కనీస మద్దతు ధర కల్పించాలి

కొల్లిపర: దేశ వ్యాప్తంగా 150 రకాలకు పైగా పంటలను రైతులు పండిస్తుంటే కేంద్ర ప్రభుత్వం కేవలం 22 రకాలకే మద్దతు ధర ప్రకటించడం అన్యాయమని, అన్ని రకాల పంటలకు కనీస మద్దతు ధర ప్రకటించాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ములకా శివ సాంబిరెడ్డి కోరారు. సోమ వారం మండలంలోని అత్తోట, దంతలూరు, మున్నంగి గ్రామాల్లో ఏప్రిల్ 5న జరిగే చలో ఢిల్లీ కార్యక్రమానికి రైతులు అధిక సంఖ్యలో తరలివచ్చి.. విజయవంతం చేయాలని కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. బీజేపీ ప్రభుత్వం ఎఫ్‌సీఐ, సీపీఐని మూసి వేయ డం వల్ల ప్రైవేటు వ్యాపారుల దయాదాక్షిణ్యాలపై రైతులు ఆధారపడి వ్యసాయం చేయాల్సిన దుస్థితిని కల్పించబోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం కమిటీ సభ్యు లు ముద్దన సాంబ శివరావు, రైతులు తుల్లిమిల్లి శ్రీనివాసరావు, కుర్రా కోటేశ్వరరావు, దేశబోయిన వెంకటేశ్వరరావు, ఏడుకొండలు, డి.వెంకటేశ్వరరావు, తుల్లిమిల్లి కోటేశ్వరరావు పాల్గొన్నారు.